# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, తెలంగాణ

03 జూన్ 2025


## టీఎన్జీవోస్ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**ఖమ్మం, జూన్ 2(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా TNGOs యూనియన్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యములో ఈ రోజు ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల సాధనలు, సమస్యలు మరియు రాష్ట్ర అభివృద్ధిలో వారి కీలక పాత్రను గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యోగులు చేసిన త్యాగాలు మరియు పోరాటాలు గుర్తుచేస్తూ, %టిచీ+రాం% యూనియన్ తరుపున ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని గుంటుపల్లి ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ డి.ఏలు ,పెండింగ్ బిల్స్ క్లియర్ చేయడం, పిఆర్సి అమలు, పదోన్నతులు, పని వాతావరణంలో మెరుగుదల, మరియు ఉద్యోగులకు ఆరోగ్య పథకం అమలు ఉద్యోగుల సంక్షేమానికి కీలకమని టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు గుంటుపల్లి ఈ సందర్భంగా పేర్కొన్నారు. టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగులు అనన్యమైన కృషి చేస్తున్నారని, వారి సేవలు రాష్ట్ర ప్రగతికి ఒక బలమైన స్తంభంగా నిలుస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో కృషి చేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వారి సంక్షేమానికి మరింత కట్టుబడి ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను సాకారం చేయడంలో ఉద్యోగులు తమ వంతు కృషి కొనసాగిస్తారని యూనియన్ నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ వలపు వెంకన్న, అసోషియట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు, ఖమ్మం నగర కార్యవర్గసభ్యులు, మహిళా కార్యవర్గ సభ్యులు, వివిధ ఫోరమ్ కార్యవర్గ సభ్యులు మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనము గా జరుపుకున్నారు.

## జేఈఈ అడ్వాన్స్ మెయిన్స్ ఫలితాల్లో కాకతీయ విద్యార్థుల ప్రభంజనం

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 2 (నినాదం న్యూస్):** జేఈఈ అడ్వాన్స్ మెయిన్స్ ఫలితాల్లో కాకతీయ విద్యా సంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ మెయిన్స్ ఫలితాల్లో తమ కాకతీయ విద్యా సంస్థ విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడంపట్ల కాకతీయ విద్యాసంస్థల ఛైర్పర్సన్ సీహెచ్ విజయలక్ష్మి హర్షంవ్యక్తం చేశారు. ఎలాంటి లాంగ్టర్మ్ కోచింగ్ తీసుకోకుండానే తొలి ప్రయత్నంలో ఐదుగురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి సత్తాచాటారని అన్నారు. జిఇఇ మెయిన్స లో ఉత్తమ ఫలితలు సించిన వారిలో సాయి సర్వజిత్ (347), ఎల్.శివ (1299), ఎం.సంకీర్త్(6383), జి.వేదాక్షర్ (9524) ర్యాంకులు సాధించారని విద్యాసంస్థల ఛైర్మన్ ఈసందర్భంగా వారిని అభినందించారు. అలాగే ఐఐటియన్ డైరెక్టర్ సీహెచ్ రామోజీరావు మాట్లాడుతూ జెఇఇ అడ్వాన్స 2025 ఫలితాల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి తమ విద్యార్థులు నిజామాబాద్ స్థాయిలోనే కాకుండా, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో కూడా సత్తా చాటారని పేర్కొన్నారు. కాకతీయ డైరెక్టర్ సీహెచ్ తేజస్విని మాట్లాడుతూ ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి కాకతీయ ఐఐటి. నీట్, ఎంసెట్ అకాడమీ లోని ప్రత్యేక పాఠ్య ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన, యాజమాన్య నిరంతర పర్యవేక్షణ, వారాంతపు పరీక్షలే ముఖ్య కారణమన్నారు. వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా ర్యాంకులు, ఇంటర్తో పాటు నేరుగా తొలి ప్రయత్నంలోనే సాధించినవేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను కాకతీయ విద్యాసంస్థల ప్రిన్సిపల్ సందీప్ కులకర్ణి , వైస్ ప్రిన్సిపాళ్లు విధిత గౌడ్, శ్యాం, జ్యోష్న, అధ్యాపకుల బృందం అభినందించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్, జూన్ 2 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ చితారమ్మ దేవి నగర్ లో ఉన్న శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని జండా వందనం తో ప్రారంభించగా ఉపాధ్యాయ బృందం తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూల మాలలు వేసి గౌరవ వందనం సమర్పించి తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో ముగించారు.

# ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలి

- టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి
- ఖమ్మం ప్రెస్క్లబ్లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు

**ఖమ్మం ప్రతినిధి, జూన్ 2 (నినాదం న్యూస్):** ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలని టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవం వేడుకలను జర్నలిస్టులు సోమవారం ఘనంగా నిర్వహించారు. టీయూడబ్ల్యూజే ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు చిర్రా రవి మాట్లాడుతూ... 1969 నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన అమరవీరుల త్యాగం, జర్నలిస్టులు, ప్రజా సంఘాలు, కోట్లాది ప్రజల పోరాట ఫలితంగానే ఈ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతున్నారు. కానీ దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల చిరకాల వాంచ ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించి వారి సంక్షేమానికి పాటుపడాలని కోరారు. తెలంగాణలో అసమానతలు లేని పరిపాలన కోసం జర్నలిస్టులు ప్రశ్నించే గొంతుకగా ఉండాలని సూచించారు. అనంతరం జర్నలిస్టులందరూ తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ వెళ్లి అమరవీరులకు జోహార్లు తెలియజేస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, పొన్నెబోయిన పానకాలరావు, నారని సాయి, పులి శ్రీనివాసరావు, నల్లమోతు శ్రీనివాస్, గిరి, వెంకట కృష్ణారావు, రవీందర్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

- జాతీయ జెండాను ఆవిష్కరించిన తెలంగాణ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి,
- వేడుకల్లో జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి,జూన్02,(నినాదం న్యూస్):** జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకలలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి లతో కలిసి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి పోలీసు గౌవర వందనాన్ని స్వీక రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా లో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను, వాటి పురోగతిగతిని సందేశం ద్వారా వివరించారు. జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా గూడులేని పేదలకు నీడకల్పించి వారి భవిష్యత్తుకు భరోసాకల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించి, వారికి నమ్మకం కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వము భూ భారతి చట్టాన్ని తీసురావటం జరిగిందని, రైతులకు భూ భారతి చట్టం పై అవగహన కల్పించుటకు 3వ తేది నుండి 20 వ తేది వరకు జిల్లాలో అన్ని గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా రూపకల్పన చేసిందని, ఎంపికైన లబ్దిదారులకు అర్హత మేరకు రూణాలు అందించి, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని పెట్టిందన్నారు.రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి ఎకరానికి 12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారని. రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్తోకలిసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన 4 గురి కుటుంబ సభ్యులను శాలువా, పండ్ల బోకే తో సన్మానించారు. అలాగే మైనార్టీ శాఖ నుండి 5 మంది లబ్దిదారులకు కుట్టుమిషన్లు చీఫ్ విప్ పంపిణీ చేశారు. తదుపరి వ్యవసాయ పంటలలో అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్రవేతలు ఎంపిక చేసిన నాణ్యమైన విత్తనాలను 5 మంది రైతులకు చీఫ్ విప్ చేతుల మీదుగా అందజేశారు. జిల్లా నుంచి కేంద్ర, రాష్ట్రస్థాయిలో ఎంపికై ఉత్తమ ప్రతిభను కనబర్చి బంగారు, వెండి పతకాలు సాధించిన 17 మంది క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందించారు. 2024-2025 సంవత్సరంలో 10 వ తరగతిలో రాష్ట్రస్థాయిలో అత్యదిక మార్కులు సాధించి, జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టిన ముగ్గురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ తో కలిసి చీఫ్ విప్ అందించి, భవిష్యత్తులో వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలని చీఫ్ విప్ ఆకాంక్షించారు.అంతకుముందు కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరులు స్మారక చిహ్నము వద్ద పూల మాలలు వేసి, చీఫ్ విప్, పట్నం మహేందర్ రెడ్డి, కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి లు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాకారులు ఆలపించిన తెలంగాణ పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

ఈ వేడుకలలో డిఆర్ ఓ హరిఫియ, కిసర ఆర్డీ ఓ, ఉపేందర్ రెడ్డి, ఇంచార్జీ మైనార్టీ అధికారి జి. కాంతమ్మ, కలెక్టరేట్ ఎఓ ఎల్. రామోహన్, వ్యవసాయ శాఖ ఎడిఎ చంద్రకళ, డిఇఓ ఐ. విజయకుమారి, యువజన సర్వీసుల శాఖ అధికారి గోపాల్, సివిల్ సప్లై శాఖ డియం. సుగుణబాయి, డియస్ ఓ శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్లొన్నారు.

## శంకర్పల్లిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చేవెళ్ల, జూన్ 02 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మున్సిపల్, మండల పరిధిలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శంకరపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ యోగేష్, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ యోగేష్ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి ప్రధాన చౌరస్తా వరకు పురవీధుల గుండా స్వచ్ఛ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వంద రోజుల ప్రణాళిక విజయానికి ప్రతిజ్ఞ చేశారు. ఏఎంసీ చైర్మన్ కాశెట్టి మోహన్ ప్రజలను ఉద్దేశిస్తూ మండల, మున్సిపల్ ప్రగతి గురించి వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేందర్, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్

**జవహర్ నగర్ జూన్ 2 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సిపిఐ ఆఫీసు స్థలంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్న నిజమైన తెలంగాణ రాలేదని బి ఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వంలో దోచుకొని దాచుకున్నారు తప్ప ప్రజలకు ఏమి చేయలేదని అన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించి రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంఅప్పుల కుప్పగా మార్చిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్న గాని 6 గ్యారంటీలో ఊసే లేదు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి భూములు స్వాధీనం చేసుకుంటామని మిగులు భూములు పేద ప్రజలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహులు, గిరిజన సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామల, లత, వి. స్వరూప నాయక్ ,ఏ ఐ టి యు సి మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య, సిపిఐ గిరిప్రసాద్ నగర్ నాయకులు కొండ సత్యం సాగర్, కే. కురుమయ్య, మహిళా సమైక్య కాప్రామండల అధ్యక్ష కార్యదర్శులు కోదాసు జయమ్మ, కొత్త పెల్లి కవిత, సిపిఐ నాయకులు కృష్ణ, నాగేష్, మల్లిక, బాబురావు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## అమరుల త్యాగాలమయం.. తెలంగాణ అవతరణం..

- జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాలాల్ రాజు గౌడ్
- ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పటాన్ చెరు జూన్ 2 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పునస్కరించుకొని సోమవారం ఉదయం జిన్నారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం కార్యాలయం పైన మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రాజు గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. జిన్నారం ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పదకొండేళ్లు పూర్తి చేసుకుని పన్నెండవ వసంతంలోకి అడుగుపెడుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను గౌరవంగా స్మరించుకుంటున్నామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ కలను నిజం చేసింది, ప్రస్తుతం తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తుందన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్రాన్ని సుసంపన్నం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, బత్తుల మహేష్, జింక రవి, సత్యనారాయణ, సీతారాం యాదవ్, సత్యనారాయణ, సురేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం కాలనీలో అక్రమ నిర్మాణాలు

**-మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం**

**-జిల్లా కలెక్టర్ అక్రమ నిర్మాణాలపై స్పందించాలి**

**వనపర్తి ప్రతినిధి, జూన్ 2 (నినాదం న్యూస్) :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న ఆదర్శనగర్ డబుల్ బెడ్రూం కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా కొందరు అక్రమ నిర్మాణాలు చేపట్టిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. డబుల్ బెడ్రూం కాలనీవాసులు అక్రమ నిర్మాణాలు తొలగించాలని కోరుతూ 31-12- 2024 న మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసి 5 నెలలు గడిచిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం చిట్యాల రోడ్డులో డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి, నిరుపేదలకు ఇక్కడ ఇండ్లు కేటాయించారు. అయితే కొందరు కాలనీలో అక్రమ నిర్మాణాలు చేపట్టి ఇతరులకు ఇబ్బందులు కలిగించే ప్రయత్నాలు చేస్తున్నారని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి వారి ఇష్టానుసారం అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో పలువురికి అసౌకర్యం ఏర్పడుతుందని, వీరిని చూసి మరికొందరు అక్రమంగా నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉందని కాలనీవాసులు అంటున్నారు. రోడ్ల వైపు బయటికి బాత్రూం లు, బ్లాకు లోపల విద్యుత్ మీటర్లు పెట్టే స్థలం (మెట్ల దగ్గర) లో బాత్రూం లు, రెండు బ్లాకుల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో బాత్రూంలు, నీటి సంపుల నిర్మాణం చేపట్టారు. నిబంధనలను ఉల్లంఘించి కాలనీ ప్రజలకు అసౌకర్యంగా ఉండే విధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టడంపై కాలనీ ప్రజలు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరారు. కానీ మున్సిపల్ కమిషనర్, అధికారులు పట్టించుకోలేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పుడిప్పుడే కాలనీ అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇలాంటి అక్రమ నిర్మాణాలను అరికట్టక పోతే భవిష్యత్తులో కాలనీ ప్రజలకు ఇబ్బందులు ఏర్పడతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే డబల్ బెడ్రూం కాలనీని సందర్శించి అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా చూడాలని కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాలనీవాసులు కోరుతున్నారు

## ప్రభుత్వ కార్యాలయాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**-అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ**

**-జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అధికారులు**

**జమ్మికుంట, జూన్ 2 (నినాదం న్యూస్) :**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎంతోమంది యువకుల బలిదానం చేస్తే తెలంగాణ సిద్ధించిందని స్వరాష్ట్ర సాధన కోసం ఎంతో మంది అమరులు అసువులు బాసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకట్ రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్ సత్యనారాయణ సర్వేర్ మనోజ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో....
జమ్మికుంట పోలీస్ స్టేషన్లో పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతా ఆలపన చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఎంతోమంది బలిదానాలపై ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ ప్రస్తుతం అభివృద్ధి దిశలో దూసుకు వెళ్తుందని ఆయన అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని చట్టాన్ని ధర్మాన్ని గౌరవిస్తూ నవ సమాజ నిర్మాణానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో..
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సాధన కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని ఎంతోమంది బలిదానాలు చేస్తేనే తెలంగాణ వచ్చిందని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపిస్తుందని రాబోయే రోజుల్లో రైతు సాక్షిమే లక్ష్యంగా పాలకవర్గం సేవలు అందిస్తుందని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి మల్లేశం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ఆర్తిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు. వ్యాపారులు హమాలీలు మహిళా కార్మికులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోనియమ్మ ఆశీస్సులతో తెలంగాణ ఆవిర్భావం

**చేవెళ్ల జూన్ 02( నినాదం న్యూస్):-**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ పట్టణ కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భారత్ స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండా ఎగురవేసి, వందనం చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు.అనంతరం భీమ్ భరత్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.బీ ఆర్ ఎస్ రెండు దశలు అధికారం. చేపట్టినా ఆకాంక్షలు నెరవేర్చకపోవడం తో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్, రైతు రుణ మాఫీ, మహిళా సాధికారికత కోసం ఉచిత వడ్డీ, సన్నరకాలకు రూ.500 బోనస్ అందిస్తున్నామన్నారు.బీ ఆర్ ఎస్ పాలనలో దశాబ్ద కాలంగా కలగా మారిన రేషన్ కార్డు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డు జారీ చేస్తున్నాం.గతంలో దొడ్డు రకం బియ్యం స్థానంలో సన్న రకాల బియ్యం అందజేస్తుండడంతో ప్రజలు పూర్తి గా సద్వినియోగం చేసుకుంటున్నారు ధరణి భూ సమస్యల సృష్టికి మూలం అయితే.. భూ భారతి భూ సమస్యల పరిష్కరిస్తామన్నారు.

# అంగన్‌వాడీల పోరాట ఫలితమే వేసవి సెలవులు

**వనపర్తి ప్రతినిధి, జూన్ 2 (నినాదం న్యూస్)** అంగన్వాడీల పోరాటఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించిందని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. సోమవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా విస్తృత స్థాయి సమావేశం వనపర్తి లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.శారద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు లక్ష నుండి రెండు లక్షలు, హెల్పర్ కు 50 వేల నుండి లక్ష రూపాయలు పోరాటాల ఫలితంగా పెంచిందని, పోరాడి విజయం సాధించిన అంగన్వాడీలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. జూలై 9న జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడు ల వల్ల కార్మిక యజమానులకు, కార్పొరేటర్ కార్పోరేట్ సంస్థలకు ఉపయోగపడుతుందని చెప్పారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెరిగిందని, కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు కోల్పోతారని, కనీస వేతనాల కోడ్ అమలు కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, సహాయ కార్యదర్శి ఆర్ ఎన్. రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జ్యోతి, సుమతి, విజయ, రేణుక, మహేశ్వరి, నిర్మల, సత్యమ్మ, విజయలక్ష్మి, వసంత, శారద, కవిత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**చెన్నూర్ జూన్ 2 (నినాదం న్యూస్):**
రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు ఈరోజు చెన్నూరు పట్టణ బిజెపి కార్యాలయం పైన జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చెన్నూరు పట్టణ బిజెపి అధ్యక్షులు తుమ్మ శ్రీపాల్ బిజెపి పట్టణ నాయకులతో కలిసి జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ బీజేపీ అధ్యక్షులు తుమ్మ శ్రీపాల్ మాట్లాడుతూ ఈ రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఇంత ఘనంగా జరుపుకుంటున్నాం అంటే 1200 మంది ఆత్మ బలిదానాల వల్లనే అని గుర్తు చేస్తూ , తెలంగాణ రాష్ట్రం లో ఉన్న సబ్బండ వర్ణాలు అందరూ కలిసి కుల మత భేదం లేకుండా పార్టీల తారతమ్యాలు లేకుండా ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ముఖ్యపాత్ర వహించినటువంటి ఆనాడు లోక్సభలో సుష్మా స్వరాజ్ ఆధ్వర్యంలో 2014 ఫిబ్రవరి 18న బిజెపి పార్టీ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు కావడం కోసం కృషి చేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్ మాజీ పట్టణ అధ్యక్షులు జాడి తిరుపతి, కో ఆప్షన్ నెంబర్ కేఎం శ్రీనివాస్ చెన్నూరు మండల అధ్యక్షులు బుర్ర రాజశేఖర్ కాయిత రాజేశ్వర్,మాణిక్ రౌత్ శంకర్అడప శ్రీనివాస్,దుర్గ ప్రసాద్ గారు,మనిషెట్టి మహేష్ ,గణేష్ సింగ్,ఎన్నం సతీష్ గారు, మండల బిజేవైయం అధ్యక్షులు కొఠారి వెంకటేష్ మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు...

# హామీలు నెరవేర్చకుంటే రిలే దీక్షలే

**మహాముత్తారం, జూన్ 02(నినాదం):**
గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420హమీలను నెరవేర్చకుంటే రిలే దీక్షలు చేపట్టుతామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం హమీలు నెరవేర్చకుంటే ఈ నెల 15నుంచి రిలే నిరాహరదీక్షలు చేపట్టుతామని మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హమీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని, ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని వారు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హమీలను నెరవేర్చాలని, లేని పక్షంలో రిలే నిరాహదీక్షలు చేపట్టుతామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు లక్కీరెడ్డి నర్సింహారెడ్డి, సోమా శాంతకుమార్, మార్క రాముగౌడ్, వెలమరెడ్డి అనిల్ రెడ్డి, చీకట్ల లింగయ్య, చిదిరాల దేవేందర్ రెడ్డి,ముక్కెర నవీన్,మారగొని బాపు,ఆలోత్ తిరుపతి,లింగమల్ల వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు నెలకు రూ.5000 పెన్షన్

**హుజూర్నగర్,గరిడేపల్లి జూన్ 02 ( నినాదం న్యూస్ ):** తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు నెలకు 5000 రూపాయల పెన్షన్ తో పాటు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు ఆయన గరిడేపల్లి మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు రామకృష్ణ చారి తో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలోతెలంగాణలో మలిదశ ఉద్యమంలో పాల్గొన్న పొలిటికల్ జేఏసీ బాధ్యులకు ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఒక్క నయా పైసా కూడా దక్కలేదని, ముఖ్యంగా హుజూర్నగర్ నియోజకవర్గంలో అనేక ఆటుపోట్లకు తట్టుకొని అనేక అవమానాలు భరిస్తూ ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ తెలంగాణ మలిదశ ఉద్యమకారులు అనేక మంది పాల్గొన్నారని వారికి పణిగిరి సీతారామచంద్రస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న ఇళ్లలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని నిజంగా అర్హత కలిగిన వారికి మాత్రమే ఇచ్చే విధంగా స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లుతో పాటు నెలకు 5000 రూపాయల పెన్షన్ 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్య భరోసా మరియు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు మలిదశ ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ నూతన రాష్ట్ర ప్రభుత్వంలో పది సంవత్సరాలు అధికారం అనుభవించిన బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం వారిని చిన్నచూపు చూసిందని ఈ ప్రభుత్వపై మలిదశ ఉద్యమకారులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలు అడియాశలు కాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులపైన రాష్ట్ర ముఖ్యమంత్రి పైన ఉన్నదని ఆయన గుర్తు చేశారు.తెలంగాణలో మలి దశ ఉద్యమంలో బీసీ ఎస్సీ ఎస్టీలకు మైనార్టీ వర్గాలకు చెందిన వారు మాత్రమే చేసుకున్నారని అందుకే ప్రభుత్వ వారి పట్ల చిన్నచూపు చూస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మలిదశ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబ సభ్యులు గానీ రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు గానీ రాహుల్ గాంధీ కుటుంబ సభ్యులు గానీ నరేంద్ర మోడీ కుటుంబ సభ్యులు ఎవరు ఆత్మ బలిదానం చేసుకోలేదని, 1400 మంది నవ యువ కిశోరాలు ఆత్మ బలిదానంతో ఏర్పడ్డ తెలంగాణలో అధికారు%శీ% అనుభవిస్తున్న వారు వారి కుటుంబాల బాగోగులను చూసుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన హితవు పలికారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు

**కరీంనగర్, జూన్ 2(నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమం అనంతరం స్థానిక ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీదర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్చం ఇచ్చి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, మంత్రి కి ఉద్యోగుల సమస్యలను విన్నవించడం జరిగింది. దానికి మంత్రి సానుకూలంగా స్పందించి రాబోయే క్యాబినెట్ మీటింగ్లో తగు నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అదేవిధంగా స్థానిక పరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా దారం శ్రీనివాసరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, టీజీవోల సంఘం అధ్యక్షుడు మడిపేల్లి కాళి చరణ్ గౌడ్, కార్యదర్శి ఆరవింద్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి, రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి అసోసియేట్ అధ్యక్షుడు ఓంటేల రవీందర్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్ కార్యదర్శి నాగరాజు రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్ కార్యదర్శి కోమ్మేర శ్రీనివాస్ రెడ్డి నాల్గవ తరగతి సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ నాయకులు కేశవ్ రెడ్డి సబితా రమేష్ గౌడ్ రాజేశ్వరరావు కోండయ్య ప్రసాద్ రెడ్డి కరుణాకర్ నారాయణ నర్సయ్య వపన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**-జెండా ఆవిష్కరించిన పార్టీ మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య**

**భీమదేవరపల్లి జూన్ 2 (నినాదం న్యూస్):**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ కూడలి వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ తెలంగాణ తెచ్చింది సోనియమ్మ అనే నినాదాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో అభివృద్ధి పథంలో కొనసాగుతున్నారంటే దానికి కారణం సోనియా గాంధీ నే నని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు అన్ని విభాగాలకు సంబంధించిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**చెన్నూర్ జూన్ 2 (నినాదం న్యూస్)**
చెన్నూరు పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజా రమేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజ్ మాజీ సర్పంచ్ కృష్ణ కౌన్సిలర్లు పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.....

## ప్రజల ఆకాంక్షలకు అడుగులే పడలేదు

**-కోల జనార్దన్ సోషల్ డెమొక్రటిక్ ఫోరమ్ జేఏసీ ఛైర్మెన్**

**హైదరాబాద్, నినాదం న్యూస్:** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు ఏ ఒక్కటి నెరవేరలేదని పిడికెడు మందిగా ఉన్న వెలమ, రెడ్డి సామాజిక వర్గాల పెత్తనం, ఆధిపత్యం ప్రజల మీద సాగిస్తున్నారని సోషల్ డెమొక్రటిక్ జేఏసీ రాష్ట్ర ఛైర్మెన్ కోల జనార్దన్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినం సందర్భంగా ఇసిఐఎల్ కమలానగర్ లో జరిగిన సమావేశం ఆయన మాట్లాడారు. బహుజన తెలంగాణ రాష్ట్రం, ప్రజాస్వామ్య తెలంగాణ కోసం ఆనాడు తెలంగాణ మహాసభ, జన సభ జరిగాయని అది దీర్ఘ కాల ఉద్యమంగా మారి అనేక మంది త్యాగాలతో రాష్ట్రం సిద్ధించింది. ఆనాటి ఉద్యమ ఎజెండా ఏ ఒక్కటి ఈ పాలకులు అమలు చేయలేదని జనార్దన్ పేర్కొన్నారు. సామాజిక తెలంగాణ కోసం ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. పొన్నం దేవరాజ్, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఛైర్మెన్ సీమ శ్రీనివాస్, సామాజిక ఉద్యమ నాయకులు శ్రీరాముల శ్రీనివాస్, కర్నె సత్య నారాయణ,ఎం అంజన్న, కరుణశ్రీ, ప్రొఫెసర్ ననుమాస స్వామి,పబ్బు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**మల్హార్ జూన్ 2 (నినాదం న్యూస్):**
మల్హార్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవవేడుకలు సోమవారం మల్లారం లో ఘనంగా జరిగాయి. మండలంలోని మల్లారం గ్రామాల్లో మాజీ జడ్పిటిసి గోనె శ్రీనివాస రావు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అవిరినేని పురుషోత్తం రావు జెండా ఆవిష్కరణ చేశారు ఇందులో వార్డు మెంబర్స్ బొమ్మ కంటి మధు లింగన్నపేట శివయ్య చెంద్రమొగిలి పీకల సమ్మయ్య మంథన సమ్మయ్య కొమురయ్య సంపత్ మరియు కార్యకర్తలు లీడర్స్ టీచర్స్ ప్రజలు పాల్గొన్నారు.

# కాసుల కోసం కక్కుర్తి..

- గర్భాలయంలోనే భ్రూణ హత్యలు
- ఆడపిల్లని తెలిస్తే భ్రూణ హత్యలు
- నియంత్రణకు నిఘా పెట్టిన పోలీస్ శాఖ
- లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరం
- ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్న గర్భిణీలు

**కోదాడ( నినాదం):** కడుపులోని ఆడబిడ్డను కడతేరుస్తున్న ఘటనలు మన దేశంలో నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి. పూట గడవని పేదలే కాదు, సంపన్నులు సైతం భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. సాధారణంగా మహిళల జనాభా పురుషుల జనాభాతో సమానంగా, అంతకంటే ఎక్కువగా ఉంటుంది. .మన దేశంలోని చాలా కుటుంబాల్లో ఆడబిడ్డల కంటే మగ పిల్లలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తుంటారు.వంశానికి ఒక వారసుడు ఉండాలని దంపతులు అనుకోవడం సర్వసాధారణం. సహజంగా ప్రతి ఒక్కరూ కుమారుడు ఉండాలని కోరుకుంటారు. ఇందులో భాగంగా వరుసగా ఇద్దరు అమ్మాయిలు జన్మించగానే మూడవ కాన్పులో అబ్బాయి పుట్టాలని కోరుకుంటారు. ఈ నేపథ్యంలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని అందులో ఆడపిల్ల అని తేలితే అబార్షన్ చేయించుకోవడం సర్వసాధారణంగా మారింది. లింగ నిర్ధారణ పరీక్షలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పలు క్లినిక్స్ లో ఈ తతంగం జరుగుతుంది.

**యథేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో గత నెల రోజులుగా అనుమతులు లేని ఆసుపత్రులు నకిలీ వైద్యులు వ్యవహారం చర్చనియాంశమైన సంగతి తెలిసిందే. పలు ఆస్పత్రులను సీజ్ చేయగా పలువురు డాక్టర్లపై కేసులు కూడా నమోదు చేశారు. ఇరువురు పోలీస్ అధికారులు లంచం డిమాండ్ చేస్తూ ఏసీబీకి చిక్కారు. ఆ తర్వాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నీ బదిలీ చేశారు, ఇంకా నకిలీ డాక్టర్లు, అనుమతులు లేని ఆసుపత్రుల వ్యవహారంపై చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో మరో సమస్య జిల్లా కేంద్రంలో తెరపైకి వచ్చింది. కుటుంబ వారసుడు కోసం కొందరు ఆడ శిశువును కడుపులోనే చిదిమే స్తున్న సంఘటనలో వెలుగు చూస్తున్నాయి. ఈ క్రమంలో నకిలీవైద్యులు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని చట్టవిరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు స్పష్టమవుతుంది. పుట్టబోయేది ఆడపిల్ల అని తెలుసుకొని గర్భస్రావం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని పలు క్లినిక్స్ లో ప్రథమ చికిత్స కేంద్రాల్లో గర్భస్రావం చేస్తున్నట్లు తెలుస్తుంది. వైద్యులు లేకుండానే పలు ఆసుపత్రులలో లింగ నిర్ధారణ లో భాగంగా గర్భస్రావం చేస్తున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఆర్ఎంపీలు ఇందులో ప్రధాన భూమిక వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. . ఈనెల 20న సూర్యాపేటలో గర్భిణి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. దీంతో పలు సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. తుంగతుర్తి, నూతన్కల్, తిరుమలగిరి, కోదాడ, హుజూర్నగర్, సూర్యాపేటలో లింగ నిర్ధారణలో భాగంగా భ్రూణ హత్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. మహిళ పరిస్థితి విషమించి మృతి చెందిన తర్వాత విషయాలు బయటకు పొక్కుతున్నాయి. లేని వక్షంలో గరస్రావు పరీక్షలు యధావిధిగా కొనసాగుతున్నాయి

**చట్టం అమలులో ఉన్న... ఆగని భ్రూణ హత్యలు**

. దేశంలో ఆడ మగ నిష్పత్తిలో అర్పులను నిరోధించేందుకు ప్రభుత్వము 1994లో పిసిపి ఎన్డిటి చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం ఎవరైనా భ్రూణ హత్యలకు పాల్పడితే మొదటిసారి నేరానికి రెండు సంవత్సరాల జైలు శిక్ష 50 వేలు జరిమానా విధిస్తారు. రెండోసారి నేరానికి పాల్పడితే ఐదు సంవత్సరాలు లక్ష రూపాయల జరిమానా విధిస్తారు. అంతేకాకుండా డాక్టర్ రిజిస్ట్రేషన్ రద్దు చేస్తారు. పకడ్బందీ చట్టం ఉన్నప్పటికీ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవటం సర్వసాధారణమైంది. ఇటీవల కాలంలో సూర్యాపేట జిల్లాలోని మోతే మండలానికి చెందిన గర్భిణీకి అబార్షన్ చేస్తుండగా వైద్యం వికటించి మృత్యువాత పడిన సంఘటన తెలిసిందే. అదేవిధంగా చివ్వెంల మండలం ఎంజి నగర్ తండాకు చెందిన గర్భిణీ స్కానింగ్ చేయించుకున్నారు. ఆడపిల్ల అని తేలడంతో అబార్షన్ చేయించడంతో మృతి చెందింది. జిల్లాలో అక్కడక్కడ ఈ సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు విషయాలు బయటకి పొక్కుతున్నాయి. లేనిపక్షంలో యధావిధిగా అబార్షన్ చేయించుకొని ఇంటి ముఖం పడుతున్నారు.

**నకిలీ వైద్యుల పాత్ర కీలకం...**

లింగ నిర్ధారణ పరీక్షల్లో కూడా నకిలీ వైద్యుల పాత్ర ఉందని ప్రచారం జరుగుతుంది. డబ్బులకు కక్కుర్తి పడి ఈ వ్యవహారానికి పాల్పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. కొందరు డాక్టర్లు అబార్షన్లు చేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో చిన్న చిన్న క్లినిక్సును ఆశ్రయిస్తున్నారు. అందులో డాక్టర్స్ లేకపోవడంతో నకిలీ వైద్యులు అబార్షన్లు "చేస్తుండడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. తల్లిదండ్రులు మగ పిల్లవాడికి ప్రాధాన్యత ఇవ్వటం వారసుడు కావాలని కోరుకోవడం కూడా చిన్నచిన్న క్లినిక్స్ నడిపే వారికి ఆర్ఎంపీలకు లాభదాయకంగా మారింది. లింగ నిర్ధారణ పరీక్షల నిమిత్తం వారు ఆసక్తి చూపటం ఆర్ఎంపీల ద్వారా గర్భిణీలు క్లినిక్స్ కి వెళ్లడం పరిపాటిగా మారింది. ఈ విషయంపై గ్రామాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో ముందు ముందు మరిన్ని సమస్యలు ఉత్పన్నం కానున్నాయి.

## దోపిడీ స్కానింగ్ సెంటర్ల దోపిడిపై చర్యలు తీసుకోవాలి

**- బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**

జిల్లాలో వరుసగా జరుగుతున్న భ్రుణ హత్యలు ప్రైవేట్ హాస్పటల్లో స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ డబ్బుల కోసం పసి పిల్లలను చంపేస్తున్న హాస్పటల్లో పై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో సోమవారం నూతన డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అని ఆడపిల్లను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు క్రమక్రమేనా ఇలాంటి సంఘటనలు జరిగితే మాతృత్వమే అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు .. తక్షణమే పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆకుపచ్చని భారత వానిని నిర్మిద్దాం

**హైదరాబాద్, జూన్2 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర 11 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ ఎండి అడ్వకేట్ జార్జ్ జాన్ వాలెత్ గ్రీన్ ఆలోచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తమ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి కనీసం ఆరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు భవిష్యత్తు తరాల మనుగడ కోసం జీవజాతి సంరక్షణ కోసం తమ సమస్య గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా నాలుగు లక్షలతో రిచ్ మ్యాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ సమాజంలోని అసమానతలు మీద పనిచేస్తుందన్నారు అందులో మొదటిది తమ సమస్త ఉద్యోగులు కష్టమర్ దేవుళ్ళను పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం చేస్తూ ప్రతి సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తు ముఖ్యంగా యువతను చెడు మార్గాల నుంచి సన్మార్గంలో నడిపిస్తూ దేశ్ అభివృద్ధిలో యువతే కీలకమైన పాత్ర పోషిస్తుంది కాబట్టి తమ సంస్థలో ఉన్న ప్రతి ఉద్యోగి కూడా డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సే నోటు డ్రగ్స్ క్యాంపియన్ పెద్ద మొత్తంలో నిర్వహిస్తున్నది పాఠశాల విద్యార్థులు మొదలుకొని కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తు విద్యార్థిని విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడానికి విద్యా జ్యోతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది విద్యార్థిని విద్యార్థులను క్రీడారంగంలో ప్రోత్సహిస్తూ క్రీడ రంగం కొరకు క్రీడా వేదిక ఏర్పాటు చేయడం జరిగింది మహిళలకు ఆత్మగౌరవంతో బతికే విధంగా ఉద్యోగ కల్పనలు చేస్తుంది ఎండి కేవలం తను తన కుటుంబం కొరకు ఆలోచించకుండా సమాజమే తన కుటుంబం గా భావిస్తూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరిగినప్పుడే అభివృద్ధి చెందిన దేశం సాధ్యమవుతుందని నమ్మి చేసి చూపిస్తున్నారు అందులో భాగంగా ప్రతి వ్యక్తిని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ఆరు మొక్కలు నాటి దేశవ్యాప్తంగా 25 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5వ తారీఖున పురస్కరించుకొని ఇప్పటికే కేరళ, తమిళనాడు, ఒరిస్సా, తెలంగాణ రాష్ట్రాలలో తమ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి 1200 మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సికింద్రా బాద్ లోని ప్రధాన కార్యాలయం ఎదుట పార్కులో ఉద్యోగులు మంగళవారం మొక్కలు నాటారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జోసఫ్, విజిలెన్స్ ఆఫీసర్ ఆరిఫ్, సీనియర్ ఆర్ఎం ఉపేందర్, పీఆర్వో సిహెచ్ భద్ర సీనియర్ క్లస్టర్ మేనేజర్ తిరుపతి ఏరియా మేనేజర్ మహేం దర్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షల కారణంగా చేపల చెరువులో విష ప్రయోగం..?

**- నష్టపోయిన ఆక్వా రైతు**

**కోదాడ (చిలుకూరు),జూన్ 2(నినాదం న్యూస్):** గుర్తు తెలియని వ్యక్తులు చేపల చెరువులో విష ప్రయోగం చేయడంతో ఓ రైతు తీవ్రంగా నష్టపోయిన సంఘటన చిలుకూరు మండలం శీతల తండాలో చోటుచేసుకుంది. తండాకు చెందిన బాణోత్ కృష్ణ అనే రైతు మూడేళ్ల క్రితం ఉపాధి హామీ పథకంలో భాగంగా తన పొలంలో 30 కుంటల మేర చేపల పెంపకానికి అనువుగా చెరువు(కుంట) ఏర్పాటు చేసుకున్నాడు. ఈ కుంట ఆర్థికంగా అతనికి వెసులుబాటు కల్పించింది. ఏమైందో ఏమో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆ కుంటలో క్రిమి సంహారక విష గుళికలు చల్లారు. దాంతో ఒక్కోటి సుమారు 2-3 కిలోల బరువు తూగే సుమారు 5 టన్నుల మేర చేపలు మృత్యువాతకు గురయ్యాయి. ఈ చెరువు ఏర్పాటుకు ఉపాధి హామీతో పాటు తాను రూ.3 లక్షల వెచ్చించానని అంటున్నారు. ఈ దుర్ఘటనతో తనకు ఆర్థికంగా నష్టం చేకూరిందని, తనకు న్యాయం చేయాలని కృష్ణ అధికారులను కోరారు. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన పోలీసులను అభ్యర్థించారు. కృష్ణ ప్రస్తుతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారని, రాజకీయ కక్షలో భాగంగా ఈ దారుణానికి పాల్పడి ఉంటారని స్థానికులు పలువురు అంటున్నారు.

# కార్మికులు, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మార్కెట్ వ్యవస్థపై నమ్మకం కలిగేలా కృషి చేస్తాం
- దడ్వాయి,హమాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- మార్కెట్ కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన ప్రణవ్

**జమ్మికుంట, జూన్ 2 (నినాదం న్యూస్) :** మార్కెట్ల అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలను త్వరలో తీసుకొస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం జమ్మికుంట పట్టణంలో గల వ్యవసాయ మార్కెట్ లో కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులే మార్కెట్లకు పునాది అని వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మూడేళ్ల పాటు ఎదురుచూసిన పాలకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసుకున్నామని,ప్రభుత్వానికి రైతులకు వారధిగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు.దడ్వాయి,హమాలి వారి విజ్ఞప్తి మేరకు మార్కెట్ లో నెలకొన్న సమస్యల పరిష్కారాలకు, వారు అడిగిన వాటికి,అభివృద్ధి పనులకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

**బీజేపీ,బీఆర్ఎస్ దొందూ దొందే..ప్రణవ్**

రాష్ట్రంలో కుస్తీ,దేశంలో దోస్తీ అన్నట్టు బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సాక్ష్యాత్తు కేసీఆర్ కూతురు కవిత చెప్పిన మాటలు బీజేపీ నాయకులు దాన్ని ఆమోదించడం చూస్తే వారి దోస్తీ ఏ విధంగా ఉందో ప్రజలకు ఇప్పుడు అర్థం అవుతుందని అన్నారు.గతంలో ఎన్నికల సమయంలో ఈ విషయంపై అనేక సార్లు తాను మాట్లాడానని ఇప్పుడది రుజువైందని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్, పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ మల్లేశం మార్కెట్ డైరెక్టర్లు,హమాలీ దడ్వాయి సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు,కాటన్ మిల్ అసోసియేషన్,మాజీ అధ్యక్షులు,జమ్మికుంట పట్టణ,మండల నాయకులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్ష కేంద్రానికి తాళం తీసేదెన్నడు..?

- పట్టించుకోని అధికారులు..అయోమయంలో రైతులు
- లక్షలు వెచ్చించిన.. నెరవేరని లక్ష్యం

**వనపర్తి ప్రతినిధి, జూన్ 2 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రం సమీపంలో నాగవరం దగ్గర నిర్మించిన భూసార పరీక్ష కేంద్రంలో భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రూ.81.20 లక్షలతో భూసార పరీక్ష కేంద్రాన్ని నిర్మించారు. ఏడాదిన్నర గడుస్తున్న భూసార పరీక్ష కేంద్రం తెరిసింది లేదు.. పరీక్షలు నిర్వహించింది లేదు. భూసార పరీక్ష కేంద్రానికి తాళం వేసి ఉండడంతో వచ్చి పోయే వారికి దిష్టిబొమ్మల దర్శనమిస్తుంది. నూతనంగా భూసార పరీక్ష కేంద్రం నిర్మించిన పరీక్షలు నిర్వహించేందుకు పరికరాలు లేక మూతపడింది. ఈ భవనాన్ని ఉపయోగంలోకి తేకుంటే శిథిలావస్థకు చేరడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారనుందని విమర్శలు వస్తున్నాయి. లక్షలు వెచ్చించి భవనం నిర్మించిన ప్రభుత్వ లక్ష్యం మాత్రం నెరవేరలేదు. రైతుల పొలాల్లో ఏ పంటలు వేయాలో భూసార పరీక్షలు నిర్వహించి దాని ఆధారంగా ఏ పంట వేసేందుకు భూమి అనుకూలంగా ఉందో వ్యవసాయ అధికారులు రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాల్సి ఉంటుంది. ముందస్తు వర్షాలు రావడంతో రైతులు పంటలు వేసేందుకు సిద్ధమవుతున్న వ్యవసాయ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించడం, సలహాలు, సూచనలు ఇవ్వడంలో వెనుకబడ్డారనే విమర్శలు వస్తున్నాయి. రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చే ఏడిఏ లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ అధికారులు ఫీల్డ్ పేరుతో అందుబాటులోకి రాకపోవడంతో రైతులకు నష్టం జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే భూసార పరీక్ష కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకువచ్చి రైతులకు మేలు చేయాలని పలువురు కోరుతున్నారు

## గ్రామ సభ ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరగాలి

**మంగపేట, జూన్ 02 ( నినాదం న్యూస్) :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను గ్రామసభ ద్వారానే చేపట్టాలని కోరుతూ సోమవారం మండలంలోని నరసింహ సాగర్ గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి పోరిక రూప్ సింగ్ కు వినతి పత్రాన్ని అందించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో అర్హుల కంటే అనర్హులే ఎక్కువగా ఉన్నారని ఆరోపిస్తూ పంచాయతీ కార్యదర్శి కి ఈ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ గ్రామం నుండి ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఇండ్లు, పొలాలు, ఆస్తులు ఉన్నవారి పేర్లే ఉన్నాయని అన్నారు. నిజమైన అర్హులు, పేదవారి పేర్లు లేవని, ప్రస్తుతం ప్రకటించిన లబ్ధిదారుల జాబితాను రద్దుచేసి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.

## పుష్కరిలో పడి వ్యక్తి అనుమానాస్పద మృతి

చేవెళ్ల జూన్ 02,( నినాదం న్యూస్) : పుష్కరిలో వ్యక్తి పడి మృతి చెందిన ఘటన చేయవలసిన పనులు చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల పట్టణంలోని భగత్ సింగ్ కాలనికి చెందిన గాదె రఘు తండ్రి బాలయ్య ఏజ్ 26 సంవత్సరాలు కులము మాదిగ, కూలి పని చేసుకుంటూ జీవనం గడిపేవాడు. ఆదివారం ఉదయం దాదాపు 8 గంటల సమయంలో కూలి పని కోసమని బయటకు వెళ్లి సాయంత్రానికి తిరిగి రాలేదని, రఘు, అక్క రమాదేవి భర్త భగత్ సింగ్ తనకోసం చుట్టుపక్కల బంధువుల వద్ద వెతకగా ఆచూకీ లభించలేదని తేదీ 02.06.2025 నాడు మధ్యాహ్నం 12:30 కి కూడా రఘు ఇంటికి రాకపోవడంతో ఫిర్యాది పిఎస్ లో ఫిర్యాదు చేయగా పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో చేవెళ్లలోని గ్రామస్తులు పోలీసు వారికి ఒక గుర్తుతెలియని వ్యక్తి శవం చేవెళ్లలోని పుష్కరినీలో నీళ్లపై తేలాడుతున్నట్టు తెలపగా పోలీసు వారు పుష్కరిని వద్దకు వెళ్లి అట్టి శవం బయటికి తీసినారు అయితే అట్టి శవాన్ని రమాదేవినీ పిలిచి చూపించగా తన తమ్ముడే అని నిర్ధారించడం జరిగినట్టు పోలీసు వారికి తెలపడం జరిగింది. ఫిర్యాదు దారు రమాదేవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన సబ్ పోస్ట్ మాస్టర్

**మహాముత్తారం, జూన్ 02(నినాదం):** మహాముత్తారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ పోస్టాఫీస్‌లో సబ్ పోస్ట్ మాస్టర్ గా బుర్రి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోస్ట్ మాస్టర్ మాట్లాడుతూ స్వంత గ్రామంలో విధులు నిర్వహిస్తున్నందున చాలా సంతోషంగా ఉందని, సబ్‌ఆఫీస్ పరిధిలోని ప్రతి ఇంటికీ పోస్టాఫీసు పథకాలను చేరవేసేలా కృషిచేస్తానని తెలిపారు. సేవింగ్స్ బ్యాంక్, రికరింగ్ డిపాజిట్, సుకన్య,ఆర్ పి ఎల్ ఐ వంటి తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈసందర్భంగా కోరారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కోదాడ,జూన్ 02(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1974-75 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ ఆత్మీయ కలయిక వేడుకను సోమవారం ఘనం గా జరుపుకున్నారు . ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు విద్యా సాగర్ , ఇక్బాల్ అహ్మద్ , శేషయ్య ,ఆశీర్వాదం వెంకట రెడ్డి, ప్రస్తుత హెడ్ మాస్టర్ ఎండి సలీమ్ షరీఫ్ హాజరై వారి సందేశాలు ఇచ్చి గత స్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు .పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు . ఆత్మీయ ఆలింగనాల మధ్య కార్యక్రమం కోలాహలం గా జరిగింది . ఆతరువాత స్కూల్ లో జ్ఞాపకంగా మొక్కలు నాటారు. అల్తాఫ్ హుస్సేన్ , యాదా రమేష్ , కోట తిరుపతయ్య , విజయశ్రీ , ఇస్మాయిల్, పైడిమర్రి రమేష్ , పీతాంబర్ రావు , ఈ ఆత్మీయ కలయిక సమన్వయము చేశారు .ఈ బాచ్ తరఫున స్కూల్ కు ఏదైనా మంచి సహాయం చేయాలని పూర్వ విద్యార్థులు సంకల్పించారు .

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## మావోయిస్టులపై కాల్పులను ఆపి, శాంతి చర్చలు జరపాలి
### రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి

**చేవెళ్ల జూన్ 02 ( నినాదం న్యూస్):** మధ్య భారత దేశంలో మావోయిస్టులపై పారా మిలిటరీ బలగాలను వెనకకు రప్పించి మావో యిస్టులతో శాంతి చర్చలు జరపాలని రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి పేర్కొన్నారు. బూటకపు ఎన్కౌంటర్ పేరుతో అమాయకులపై హింసకాండ ను ఆపాలని, ఇప్పటివరకు జరిగిన బూటకపు ఎన్కౌంటర్లపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ డిమాండ్ చేశారు. అమాయకపు గిరిజ నుల పై జరుగుతున్న హింసా కాండను ఆపాలని, అన్నారు. గిరిజనులకు ఇప్పటికే ప్రభుత్వాలు చట్టాలు చేసి జీవో లు ఇచ్చినా , వారిపై దాడులు కాల్పులు జరపడం ప్రభుత్వాలకు తగదని, ఆపరేషన్ కగార్ ను నిలిపివేయా లంటూమూడో తేదీ నుంచి ఆరో తేదీ వరకు మండల కేంద్రాలలో జిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈనెల పదో తారీఖున భారత్ బంద్ ను విజయవంతం చేయాలని అన్నారు.14 తారీకు ఇంద్ర పార్క్ వద్ద మహాధర్లను విజయవంతం చేయాలని, ఈ కార్యక మంలో స్వచ్ఛందంగా ప్రజలు ప్రజా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ప్రభుత్వ సిటీ కళాశాల

**మహేశ్వరం జూన్ 2 ( నినాదం న్యూస్)**
ప్రభుత్వ సిటీ కళాశాలలో 11వ తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బాలభాస్కర్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ప్రభుత్వ షటి కళాశాల దేశంలోని ప్రభుత్వ కళాశాలలో అత్యున్నతమైన స్థానాన్ని సాధించిందని ఎందరో విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్దిందని పేర్కొనడం జరిగింది. అమ రవీరులకు నివాళులర్పిస్తూ వారి యొక్క త్యాగాలను స్మరించుకుంటూ ప్రొఫెసర్లు తెలంగాణ గొప్పతనాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా భాస్కర్ రవికుమార్ శంకర్ నాయక్ కృష్ణవేణి పర్వతాలు రాజేందర్ లక్ష్మణ్ గౌడ్ అవదానం సుజాత సుధారాణి చిత్తరంజన్ సూర్యనారాయణ మూర్తి ఆనంద్ శ్రీదేవి ఎన్సిసి ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, జూన్ 2 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం స్వరాష్ట్ర సాధనలో ప్రాణత్యాగులైన అమరవీరులను స్మరించు కుంటూ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూప్రత్యేక రాష్ట్ర సాధన ఏర్పాటుతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ కి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోని యామ్మకు తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు. స్వరాష్ట్ర సాధనలో సబ్బండ వర్గాలు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు కలలుగానే మిగిలిపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పుష్కరకాలంలో అడుగులువెస్తున్న క్రమంలో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రజాపాలనలో కార్యరూపం దాలుస్తున్నా యని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల

నాయకులు, మహిళా సంఘాలు, కాంగ్రెస్ మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, బీసి సెల్, ఎస్సి సెల్,మైనారిటీ సెల్,లేబర్ సెల్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవదళ్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్,ప్రజ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం

**భీమదేవరపల్లి జూన్ 2 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠ శాలలో 1999 – 2000 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు, 25 సంవత్సరముల తర్వాత, 56 మంది విద్యార్థులు మరియు పదిమంది విద్య బోధించిన గురువులతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం(సి ల్వర్ జూబ్లీ) వేడుకలు వారు చదువుకున్న కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. 23 మంది మహిళలు, 33 మంది పురుషులు తమ చిన్ననాటి గుర్తులను స్మరించుకుంటూ గురువులతో వారికు న్నటువంటి తీపి గుర్తులను గుర్తు చేసుకుంటూ చాలా ఘనంగా నిర్వహించు కున్నారు. ఇందుకుగాను కొత్తపల్లి గ్రామ ప్రజలు కూడా అట్టి కార్యక్రమం లో పాల్గొని చాలా హర్షం వ్యక్తం చేశారు

## అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ
### అమరుల స్థూపానికి నివాళులర్పించిన సిపిఐ నాయకులు

**కొడంగల్, జూన్ 02 (నినాదం న్యూస్)**

తెలంగాణ రావాలని, మా రాష్ట్రం మేమే పాలించు కుంటామనీ, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపిస్తా మనే ఆకాంక్షతో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, అమరుల త్యాగాలు మరువలేని వని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పీర్ మొహమ్మద్, వెంకటేష్, సిపిఐ కొడంగల్ నియోజ కవర్గ నాయకుడు సురేష్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్బీ అతిథి గృహం పరిధిలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1969లో జరిగిన ఉద్యమం ఒక ఎత్తు అయితే మలిదశ ఉద్యమం మరో ఎత్తని తెలిపారు. మలి దశ ఉద్యమంలో ఎంతో మంది విద్యార్థులు, ఉద్యోగులు అన్నింటినీ వదులుకొని ఉద్యమించారని గుర్తు చేశారు. అమరవీరుల త్యాగం అజరామరమని కొనియాడారు. ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారికి అండగా నిలువాలన్నారు, అమరవీరుల స్థూపానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు, తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆత్మబ లిదానాలు చేసుకొని తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించారన్నారు, ఈ కార్య క్రమంలో అనంతయ్య, యాదయ్య, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
### జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించిన పాఠశాల ప్రిన్సిపాల్

**కుత్బుల్లాపూర్, జూన్ 2 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని టివిఆర్ విద్యా సంస్థలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో "సత్యవాణి విద్యానికేతన్ ఎస్ ఆర్ నాయక్ నగర్, టివిఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ నందు తెలంగాణ అమ రవీరులకు స్మరిస్తూ ప్రిన్సిపల్ జయరాజ్ చేతుల మీదుగా పతాకావిష్క రణ నిర్వహించారు. 60 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష, తెలంగాణ రాష్ట్ర సాధన ఎందరో అమరవీరుల ఆత్మ బలిదానం తర్వాత సిద్ధించిన తెలంగాణ జూన్ 2వ తేదీ న అధికారికంగా తెలంగాణ అవత రణ దినోత్సవాన్ని జరపాలని ప్రకటించింది. నాటినుండి అమర వీరులను స్మరిస్తూ జోహార్లు అర్పించారు. టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి లు విద్యార్థుల తల్లిదం డ్రులకు ,విద్యార్థులకు, కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపక బృందానికి, శ్రేయోభిలాషులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

**భీమదేవరపల్లి జూన్ 2 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజేష్ జెండా ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్ జెండా ఆవిష్కరించగా, ఐసిడిఎస్ కార్యాలయం, మండల మహిళా సమాఖ్య, మండల విద్యాధికారి తదితర కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధి కారులు జెండా ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుక లను నిర్వహించారు.

## నాగారంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**కీసర ప్రతినిధి, జూన్ 02, (నినాదం న్యూస్)**

మేడ్చల్ జిల్లా, కీసర మండలం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగారం మున్సిపా లిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వ ర్యంలో తెలంగాణ తల్లి సోని యా గాంధీకి పాలాభిషేకం చేసి జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో నాగారం మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**కొమురం భీం ఆసి ఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నినాదం న్యూస్)**

కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లా కౌటాల మండలం జనగాం గ్రామంలో పేకాట స్థావరం పై సోమవారం పోలీసులు దాడి చేశారు. జనగాం వైగాం గ్రామాలకు చెందిన మడావి మారుతి, వేలాడి భుజంగరావు, మడావి రాందాస్, శణవేణి రాములు, సిహెచ్ విలాస్ ఆరుగురుని పట్టుకున్నట్లు కౌటాల ఎస్సై గుంపుల విజయ తెలిపారు. వారి వద్ద నుండి రూ. 11850 లు, రెండు సెల్ ఫోన్లు, పేకలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**కోదాడ/అనంతగిరి, జూన్ (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కోదాడ ,అనంతగిరి మండలాలో సోమవారం ఘనంగా నిర్వహిం చారు. కోదాడ ఆర్డిఓ ఆఫీసులో ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కార్యాలయంలో మున్సి పల్ కమిషనర్ రమాదేవి మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, ఎమ్మార్వో కార్యాలయంలో వాజిద్ అలీ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామచంద్ర రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనం తగిరి మండల ఎమ్మా ర్వో కార్యాలయంలో ఎమ్మార్వో హిమబిందు, ఎంపీడీవో కార్యాలయం లో ఇన్చార్జ్ ఎంపీడీవో రామచంద్రరావు, వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో అందే సతీష్ , పోలీస్ స్టేషన్లో ఎస్సై నవీన్ కుమార్ , మండల వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయతీ, కార్యాలయాల్లో ఆయా పార్టీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్క రించి, ర్యాలీలు నిర్వహించారు..

## నేటి నుండి భూభారతి రెవెన్యూ సదస్సులు
### డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ

**మహాదేవపూర్ జూన్ 2, ( నినాదం న్యూస్):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ మండలంలో నేటి నుండి 18వ తారీకు వరకు గ్రామాల వారిగా భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసి ల్దార్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. భూ సమస్యలు ఉన్న రైతులు తమ భూమికి సంబంధించిన పత్రాలు తీసుకొని వచ్చి అర్జి పెట్టుకోవా లని ఆయన సూచించారు. రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు
### - అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీజ

**మల్హార్ మే 2 (నినాదం న్యూస్):**

మల్హార్ మండల కేంద్రంలో మల్లారం గ్రామంలో తెలం గాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామ పంచాయతీలో అగ్రిక ల్చర్ ఆఫీసర్ శ్రీజ జాతీయ జెండా ఎగురవేయడం జరిగింది విలేజ్ సెక్రెటరీ రాజు కరబర్ శ్రీకాంత్ ఆశావర్కర్లు టీచర్స్. రాజకీయ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు లీడర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మహేశ్వరం జూన్ 2 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు యెచ్చు సునీల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినంత మాత్రాన ప్రజల బతుకులు మారలేదు, నీళ్లు నిధులు నియామకాల కోసం ఏర్పడ్డ ఈ రాష్ట్రా ఆత్మగౌరవాన్ని అస్తిత్వాన్ని ఇద్దరు ముఖ్యమంత్రులు విఫలం చేశారు. అమరవీరుల ప్రాణ త్యాగాల నుండి పురుడు పోసుకున్న ఈ విద్యార్థుల రాజకీయ పార్టీ కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన ఉచిత విద్య వైద్యం అందిం చడమే ముఖ్య లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతుంది, రానున్న బల్దియా, స్థానిక ఎన్నికల్లో యువతరం ముందుకొచ్చి విద్యార్థుల రాజకీయ పార్టీ తరపున పోరాడి అమరవీరుల ఆశయాలను నెరవేర్చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కమిటీ మెంబర్ ఇజ్జగిరి కమలాకర్, మహిళా అధ్య క్షురాలు శ్రీమతి సాత్విక రెడ్డి, జిహెచ్ఎంసి అధ్యక్షులు భాగవతుల సాయి మహేష్, అనిల్ గోకికార్, అనికేత్ కోషిగా, నందాల అనిల్ కుమార్, కుకుడల మనోజ్, ఎడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రావులపల్లి లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
### జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ గ్రామ ప్రజలు

**చేవెళ్ల జూన్ 02 (నినాదం న్యూస్):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చేవెళ్ల మండలంలోని రావుల పల్లి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడు కలు జరుపుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలని.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం . చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య సహకారంతో రావులపల్లి (ఖుర్దు )గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదా రులకు.. ఇందిరమ్మ ఇళ్ల ప్రోసిడింగ్ ఆర్డర్లను అర్హులకు అందజేసిన రావులపల్లి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ అందజేసారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి గారికి దగ్గరుండి ఇందిరమ్మ ఇండ్లను శాంక్షన్ చేపించిన కేసారం శ్రీనివాస్ గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ పెంటా రెడ్డి . కిష్టాపురం యాదగిరి . కావలి స్వప్న . పట్లోళ్ల .విజయలక్ష్మి , దండు వెంకటేష్ గారు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోటూరి సుదర్శన్ గౌడ్ గారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ పోలీస్ స్టేషన్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుక

**అల్వాల్, జూన్ 2 (నినాదం న్యూస్)**
తెలంగాణ ఆవిర్భావ దిన శుభ సందర్భంగా ఎస్ హెచ్ ఓ రాహుల్ దేవ్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో....**

మున్సిపల్ కార్యాలయంలో జండా ఆవిష్కరణ చేసిన అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సూపర్డెంట్ స్వామి మరియు సిబ్బంది ఉద్యమ నాయకులు రాపర్తి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ....**

అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ కార్య కర్తల ఆధ్వర్యంలో ఏర్పాటుచే సిన తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో దిగుబడి పెరుగుతుంది
### రైతులకు విత్తనాల పంపిణి కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి,జూన్02(నినాదం న్యూస్):** గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వివిధ మండలాల రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సరఫరా చేయడం జరి గింది. ప్రతి పంటలో నాణ్యమైన విత్తనం వాడిన ప్పుడు దిగుబడులు కనీసం 10 నుంచి 15% వరకు పెంచుకోవచ్చు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ జి శ్రీనివాస్ వ్యవసాయ పరిశోధన సంస్థ రాజేంద్రనగర్, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ టి లావణ్య ప్రొఫెసర్ వ్యవసాయ కళాశాల రాజేంద్రన గర్ తదితరులు పాల్గొన్నారు.

## మూల విత్తనాల పంపిణీ

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 02(నినాదం న్యూస్)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని వంజిరి రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ మరియు ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కాగజ్నగర్ మండ లంలోని రైతులకు మూల విత్తనాలను సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ గతంలో రైతులు తమ విత్తనాలను తామే సంప్రదాయ పద్ధతిలో సేకరించుకునే వారని, ఇప్పుడు ప్రైవేట్ షాపులకు వెళ్లి కొనుక్కోవ లసిన దుస్థితి దాపురించిందన్నారు. పాత పద్ధతుల్లో తమకు కావాల్సిన విత్త నాలను తమ గ్రామ పరిధిలోనే సేకరించుకునే విధంగా రైతులందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఏఓ శ్రీనివాస్ రావు, ఏడీఏ మనోహర్, ఎంపీడీఓ కోట ప్రసాద్, సైంటిస్టులు తిరుపతి, శివకృష్ణ ఏవో రామకృష్ణ, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

## నేటి నుండి...భూ భారతి రెవన్యూ సదస్సులు
### కోదాడ, అనంతగిరి మండలంలో షెడ్యూల్ ఖరారు - గ్రామాల్లో నిర్వహణ తేదీల జాబితా విడుదల
### - భూ సమస్యలపై ఫిర్యాదుకు రైతులకు అవకాశం

**కోదాడ/అనంతగిరి, జూన్ 2 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు కోసం అధికారులు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. కోదాడ మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తాండూరు తహసీల్దార్ వాజిద్ అలీతెలి పారు. రెవెన్యూ సదస్సుల కోసం తన ఆధ్వర్యంలో, ప్రత్యేక బృందాలను నియమించడం జరిగింద న్నారు...3 నుంచి ఈనెల 20వ తేది వరకు కోదాడ, మండలం, పట్టణంలో రెవెన్యూ సదస్సులు ఉదయం 9గంటల నుంచి జరుగుతాయని చెప్పారు. కొన్ని గ్రామాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం వరకు జరుగుతాయని తెలిపారు. రైతులు, నాయకులు పాల్గొని సమస్యలపై దరఖా స్తులు చేసుకోవచ్చని సూచించారు. గ్రామాల వారిగా జరిగే సదస్సుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.3 న గణపవరం గ్రామంలో 4 న రెడ్లకుంట 5న కొమ రబండ 6 న యర్రవరం (బిఖ్య తండా రామలక్ష్మీ పురం పంతులు నాయక్ తండ) 9 న దొరకుంట (నెమలిపురి ఆర్ఆర్ సెంటర్), 10న గుడిబండ (అడ్లూరు ఆర్ ఆర్ సెంటర్), 11న తొగర్రాయి 12న కూచిపూడి (కూచిపూడి తండా) 13న తమ్మర (బండ పాలెం బండ పాలెం ,అశోక్ నగర్ దుర్గాపురం, అలవలపురం) 16న చిమిరియాల (నల్లబండగూడెం ,మంగలి తండా, రామపురం క్రాస్ రోడ్) 17న కాపుగల్లు (సర్వేశ్వరపురం) 18న కోదాడ (బాలాజీ నగర్ ,లక్ష్మీపురం, శ్రీరంగాపురం, సాలార్జంగ్ పేట, రాంరెడ్డి పాలెం, బాబు నగర్, చంద్ర నగర్, ఉత్తమ్ పద్మావతి నగర్)...లో జరుగు తాయని అధికారులు వెల్లడించారు.

**అనంతగిరి మండలంలో...**

అనంతగిరి మండలంలో రెవెన్యూ సదస్సులకు నిర్వ హణకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తహసిల్దార్ హిమబిందు తెలిపారు. 3న లక్కవరం, 4 న పాలారం (పాలవరం తండా రంగయ్య గూడెం) 5

న వసంతాపురం (తెల్లబండ తండా) 6 న చనుపల్లి 9 న గొంద్రియాల (కొత్తగూడెం) 10 న త్రిపురవరం 11 న వాయిల సింగారం 12న ఖానాపురం (అజ్మీర తండా) 13న అనంతగిరి (వెంకట్రాం పురం, కొత్త గోల్ తండా, పాత గోల్ తండా, అమీ నాబాద్, కిస్టాపురం, మొగలాయికోట, బొజ్జగూడెం తండా, శాంతినగర్)16న తిరు అన్నారం నిర్వహిం చినునట్లు అధికారులు తెలిపారు.